ఘనంగా గాంధీ జయంతి

జాతిపిత, మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఖమ్మం జిల్లావ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆయన కలలను సాకారం చేయాలని పేర్కొన్నారు. అహింసావాదంతో దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిన మహోన్నత వ్యక్తి జాతిపిత మహాత్మాగాంధీ అని కొనియాడారు. మహాత్ముడు దేశానికి చేసిన సేవలు మరువలేనివని, ప్రతిఒక్కరూ గాంధీజీని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. – నమస్తే నెట్‌వర్క్

రఘునాథపాలెం: నివాళి అర్పిస్తున్న డీఎల్‌పీవో

ఖమ్మం రూరల్ : నివాళి అర్పిస్తున్న తహసీల్దార్

చింతకాని : నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్యం సంఘం

సత్తుపల్లి : సండ్ర క్యాంపు కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వైరాటౌన్ : క్రాంతి జూనియర్ కళాశాలలో..

మధిర : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..

కారేపల్లి : నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

కూసుమంచి : భక్తరాదాసు సర్వీస్ సోసైటీ ఆధ్వర్యంలో..

ముదిగొండ : నివాళి అర్పిస్తున్న తహసీల్దార్

వేంసూరు : తహసీల్దార్ కార్యాలయంలో..

సత్తుపల్లి టౌన్ : నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

పెనుబల్లి : మండల పరిషత్ కార్యాలయంలో..

గిరిజన విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

కారేపల్లి, అక్టోబర్ 2: గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని రేలకాయలపల్లిలో మోదీ ధర్తి జన జాతీయ గ్రామ్ ఉత్కర్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మాణం చేపట్టి పూర్తయిన ఈఎంఆర్ఎస్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఈఎంఆర్ఎస్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం ఇక్కడ నిర్మించిన పాఠశాలలో ఏది తక్కువ కాకుండా అన్ని వసతులు కల్పించామని, విద్యార్థులు మంచిగా చదువుకొని అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం భూదానం చేసిన రైతులను సన్మానించారు. గురుకులాల అడిషనల్ సెక్రటరీ చంద్రశేఖర్, బీ.రాహుల్, కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, తహసీల్దార్, ఎంపీడీవో పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య

తిరుమలాయపాలెం, అక్టోబర్ 2: మండలంలోని పలు గ్రామాల్లోని ఎరువులు పురుగు మందుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో వివిధ రికార్డులను తనిఖీ చేశారు. దుకాణదారులు స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్కులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నారెడ్డి సీతారామరెడ్డి పాల్గొన్నారు.

వరద బాధితులకు సహాయం

వరద బాధితులకు దుస్తుల పంపిణీ

కూసుమంచి(నేలకొండపల్లి), అక్టోబర్ 2: నేలకొండపల్లి మండలం పైనంపల్లిలో భక్త రామదాసు సర్వీస్ సోసైటీ ఆధ్వర్యంలో బుధవారం వదర బాధితులకు దుస్తులు పంపిణీ చేశారు. అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాస్, కార్యదర్శి లింగస్వామి, కోశాధికారి దండా రవీందర్‌బాబు, పీఏసీఎస్ చైర్మన్ నాగుబండి శ్రీనివాసరావు, చెట్ల భాస్కర్ రెడ్డి, వీరారెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటరమణ గుప్త, భాస్కర్‌రావు, లక్ష్మీనారాయణ, నారాయణ, వెంకటరారావు, సైదులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హే సేవా కార్యక్రమంలో విద్యార్థులు

కూసుమంచి, అక్టోబర్ 2: స్వచ్ఛతా హే సేవా కార్యక్రమంలో భాగంగా పాలేరులోని జవహర్ నవోదయ విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించి వీధులను శుభ్రం చేశారు. విద్యార్థులు ప్రత్యేక దుస్తులు ధరించి కార్యక్రమంలో పాల్గొన్నారు.

అదుపు తప్పిన ప్రైవేట్ బస్సు.. తప్పిన ప్రమాదం

కూసుమంచి, అక్టోబర్ 2: సూర్యాపేట–ఖమ్మం రహదారిపై బుధవారం తెల్లవారు జామున ప్రైవేట్ బస్సు అదుపు తప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో 24 మంది ప్రయాణీకులు ఉన్నారు. ఖమ్మం వైపు నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న స్టార్ ప్రైవేట్ బస్సు కూసుమంచి మండలం హట్యాతండా వద్దకు రాగానే జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న డీసీఎంను ఢీకొట్టి అదుపు తప్పి పక్కనే ఉన్న సర్వీస్ రోడ్డుపైకి వెళ్లింది. తరువాత బస్ కంట్రోల్ కావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. 1033 వాహనంలో ప్రయాణీకులను తరలించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలు

రఘునాథపాలెం: పాండురంగాపురంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఖమ్మం : మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బతుకమ్మ సందడి

ఖమ్మం : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు

రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు 'శ్రీచైతన్య' విద్యార్థులు

విద్యార్థులతో చైర్మన్ మల్లంపాటి శ్రీధర్

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 2: నగరంలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైనట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన పోటీల అండర్–14, అండర్–17 విభాగాల్లో తమ విద్యార్థులు సత్తా చాటారని పేర్కొన్నారు. వీరిని డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్‌మాధుర్, ప్రిన్సిపాల్ శర్మ తదితరులు అభినందించారు.

వేంసూరు గిర్దావర్‌గా శ్రీనివాస్

వేంసూరు, అక్టోబర్ 2: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గిర్దావర్–1గా ఎం.శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. తహసీల్దార్ ఎం.ఎ.రాజును మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎంపీడీవో శిలార్ సాహెబ్‌కు సన్మానం

తిరుమలాయపాలెం, అక్టోబర్ 2: ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన తిరుమలాయపాలెం ఎంపీడీవో షేక్ శిలార్ సాహెబ్‌ను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బంది సన్మానించారు.

డీఎస్సీలో వెంకటేశ్వర్లుకు 3వ ర్యాంకు

వైరారూరల్, అక్టోబర్ 2: మండలంలోని గొల్లపూడి గ్రామానికి చెందిన గోరింట్ల వెంకటేశ్వర్లు డీఎస్సీ ఫలితాల్లో వ్యాయమ విభాగంలో 3వ ర్యాంకు సాధించారు. బీఎస్సీ, ఎంఎస్సీ, బీఈడీ, బీ.పీఈడీ, ఎం.పీఈడీ పూర్తి చేసిన వెంకటేశ్వర్లు ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో గత రెండేళ్ల నుంచి ప్రయత్నం చేస్తూ ఫలితాల్లో సఫలీకృతులయ్యారు.

లైబ్రేరియన్ సంఘం కమిటీ ఎన్నిక

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 2: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని లైబ్రేరియన్ల సంఘం నూతన కమిటీని నగరంలోని ఏఎస్ఆర్ కళాశాలలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశం ఎన్నుకుంది. అధ్యక్షుడిగా ఎన్.ప్రసాద్, కార్యదర్శిగా ఫణికుమార్, కోశాధికారిగా మోహన్, ఉపాధ్యక్షుడిగా కృష్ణమూర్తి, మహిళా కార్యదర్శిగా రమాదేవి, ఈసీ సభ్యులుగా శ్రీహరి, కవిత ఎన్నికయ్యారు.

ఈదురు గాలులకు కూలిన భారీ వృక్షం

గొల్లపూడి–పాలడుగు గ్రామాల మధ్య ఆర్‌అండ్‌బీ రోడ్డుపై కూలిన భారీ వృక్షం

వైరారూరల్, అక్టోబర్ 2: మండలంలోని గొల్లపూడి–పాలడుగు గ్రామాల మధ్య బుధవారం సాయంత్రం వీచిన భారీ ఈదురు గాలులకు ఆర్‌అండ్‌బీ పక్కన ఉన్న భారీ వృక్షం నెలకొరిగింది. వైరా–జగ్గయ్యపేట రాష్ట్రీయ రహదారి మీద దాంతో ట్రాఫిక్ స్తంభించింది. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు.

పెట్రోలుకు బదులు నీళ్లు.. పీఎస్‌లో ఫిర్యాదు

మామిళ్లగూడెం, అక్టోబర్ 2: ఖమ్మంలోని ఓ బంకులో పెట్రోలుకు బదులు నీళ్లు వచ్చాయంటూ కొందరు వాహనదారులు ఆందోళన నిర్వహించి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్థానికుల కథనం ప్రకారం.. ఖమ్మం గుంటుమల్లేశ్వరస్వామి ఆలయం పక్కన ఉన్న ఓ బంకులో కొందరు వాహనదారులు బుధవారం రాత్రి పెట్రోలు పోయించుకున్నారు. అయితే అప్పుడు పెట్రోలుకు బదులుగా నీళ్లు వచ్చాయని ఆరోపిస్తూ బంకు యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఖమ్మం త్రీటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి 'నామా' పరామర్శ

నివాళి అర్పిస్తున్న నామా

ఖమ్మం, అక్టోబర్ 2: రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు బుధవారం పరామర్శించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి ఇటీవల మృతిచెందిన విషయం విదితమే. ఈ మేరకు బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నివాసంలో పురుషోత్తమ్‌రెడ్డి చిత్రపటం వద్ద నామా నాగేశ్వరరావు నివాళులర్పించారు. మంత్రిని పరామర్శించిన వారిలో కార్తిక్ చిదంబరం, సురేశ్ షట్కర్, శ్రావణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

జిల్లా జట్టుకు 'న్యూ ఇరా' విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 2: సౌత్ జోన్ గేమ్స్ జిల్లా జట్టుకు నగరంలోని న్యూ ఇరా పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు డైరెక్టర్ భూమేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అండర్–14, అండర్–17లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖోలో విద్యార్థులు సత్తా చాటి, జిల్లా జట్టుకు ఎంపికైనట్లు వివరించారు.

పొట్టి శ్రీరాములు పేరు మార్చొద్దు

బోనకల్లు, అక్టోబర్ 2: కాంగ్రెస్ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చి సురవరం ప్రతాప్‌రెడ్డి విశ్వవిద్యాలయంగా క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

దూరవిద్య ప్రవేశాలకు గడువు పొడిగింపు

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 2: కాకతీయ యూనివర్సిటీ దూరవిద్యలో డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు గడువును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు కో–ఆర్డినేటర్ డాక్టర్ గోపి ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్/ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 98492 50633, 8008811998ను సంప్రదించవచ్చన్నారు.

శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలి

కొణిజర్ల, అక్టోబర్ 2: మండలంలోని చిన్నమునగాల గ్రామంలో దళితులకు శ్మశానవాటిక లేక ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం రెవెన్యూ అధికారులు వెంటనే శ్మశాన వాటిక ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు భూక్యా వీరభద్రం, సీపీఎం కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం చిన్నమునగాల గ్రామ మహాసభలో వారు మాట్లాడారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మాట్లాడుతున్న జడ్జీ కార్తీక్‌రెడ్డి

మధిర, అక్టోబర్ 2: వయో వృద్ధులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని మధిర జూనియర్ సివిల్ జడ్జీ కార్తీక్‌రెడ్డి అన్నారు. బుధవారం మధిర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో వయోవృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర జూనియర్ సివిల్ జడ్జీ కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ.. వయోవృద్ధులందరూ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండి తమ హక్కులను సంరక్షించుకుంటూ ఆనందంగా జీవించాలని కోరారు. మాధవరపు నాగేశ్వరరావు, వీరభద్రం, హ్యూమన్‌రైట్స్ సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో రోజూ బతుకమ్మ వేడుకలు

ఖమ్మం, అక్టోబర్ 2: ఖమ్మంలోని తెలంగాణ భవన్‌లో బతుకమ్మ ఉత్సవాలను ఈ నెల 10వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు సూధన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజూ సాయంత్రం 6.00 గంటలకు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, తెలంగాణ ఉద్యమకారులకు పిలుపునిచ్చారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

మామిళ్లగూడెం, అక్టోబర్ 2: ప్రధానమంత్రి జన జాతీయ ఉన్నత గ్రామ అభియాన్ కార్యక్రమ వాల్ పోస్టర్‌ను అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఆవిష్కరించారు. గిరిజన సంక్షేమ శాఖ డీడీ విజయలక్ష్మి, ఎస్సీ అభివృద్ధి శాఖ డీడీ కస్తాల సత్యనారాయణ, కలెక్టరేట్ ఏవో అరుణ తదితరులు పాల్గొన్నారు.

నేడు డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

మామిళ్లగూడెం, అక్టోబర్ 2: డీఎస్సీ–2008లో విజయవంతం కాని 67 మంది ఐటీడీఏ ప్రాంత అభ్యర్థులను కాంట్రాక్ట్ పద్ధతిన నియమించేందుకుగాను సర్టిఫికెట్లను గురువారం పరిశీలించనున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ డీడీ విజయలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంటలకు ఖమ్మం ఎన్ఎస్‌పీ క్యాంపులోగల ఆర్‌టీవో కార్యాలయం వెనుక భాగంలో ఉన్న గిరిజన సంక్షేమ భవనంలో పరిశీలన ఉంటుందని వివరించారు. అభ్యర్థులు ఒరిజనల్ సర్టిఫికెట్లతోపాటు జీరాక్స్ పత్రాలతో హాజరుకావాలని పేర్కొన్నారు.

నామా పరామర్శ

ఖమ్మం, అక్టోబర్ 2: టీడీపీ ఉమ్మడి ఖమ్మం జిల్లా తొలి అధ్యక్షుడు కుతుంబాక బసవనారాయణ ఇటీవల మృతిచెందారు. ఖమ్మం మమత రోడ్డులోని నివాసంలో కుమారుడు కుతుంబాక శ్రీరామ్‌ను, ఇతర కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు బుధవారం పరామర్శించారు. ఆయన వెంట నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, తన్నీరు రవి, ప్రసాద్, పాల్వంచ రాజేష్, కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

వరద బాధితులకు దుస్తులు పంపిణీ

దుస్తులు పంపిణీ చేస్తున్న అసోసియేషన్ బాధ్యులు

ఖమ్మం రూరల్, అక్టోబర్ 2: సాగర్ లెఫ్ట్ కెనాల్ స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వరద బాధితులకు దుస్తులు పంపిణీ చేశారు. మండల పరిధిలోని సాయినగర్, వికలాంగుల కాలనీలోని బాధితులకు నూతన వస్త్రాలు, నిత్యావసరాలకు సంబంధించి మొత్తం 200 కిట్లను అసోసియేషన్ బాధ్యుడు చాగంటి వెంకటేశ్వరరావు సభ్యులతో కలిసి అందజేశారు. భద్రాచలం వరదల సమయంలో సైతం బాధితులకు దస్తుల వితరణ చేశామన్నారు. కార్యక్రమంలో గోపాలపురం వెంకటచారి, వెగనాటి లక్ష్మయ్య, బండి వెంకటేశ్వరరావు, కమర్తపు గోపాల్రావు, అనుమోలు రామిరెడ్డి, కొమ్ము విజయచందర్‌రావు, కోటయ్య, శ్రీను, ఎం ఆంజనేయులు, హరినాథ్ పాల్గొన్నారు.

వరద బాధితలకు 'సీఎంఆర్' చేయూత

సీఎం రేవంత్‌రెడ్డికి చెక్కు అందజేస్తున్న సీఎంఆర్ గ్రూప్ చైర్మన్

ఖమ్మం, అక్టోబర్ 2: వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి సీఎంఆర్ టెక్స్‌టైల్స్ అండ్ జ్యూవెల్లర్స్ సంస్థ రూ. 25లక్షలను అందజేసింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన నివాసంలో చెక్కును సీఎంఆర్ గ్రూప్ చైర్మన్ వెంకట రమణ మావూరి అందజేశారు. కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ డైరెక్టర్ పునుకొల్లు. రామబ్రహ్మం, నల్లమల వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు 'బ్లూమింగ్ మైండ్స్'

అభినందనలు అందుకుంటున్న విద్యార్థులు

రఘునాథపాలెం, అక్టోబర్ 2: నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో మండలంలోని బల్లేపల్లికి చెందిన బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్–17 ఖోఖోలో జె.మహేందర్, అండర్–14, అండర్–17 వాలీబాల్ బాలికల విభాగంలో హెచ్.భార్గవి, వి.లాస్య ఎంపికయ్యారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ పి.అశోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ జి.ప్రసాద్, పీడీలు అభినందించారు.

'తెలుగు బాట' పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రమణారావు, భూమేశ్వరరావు

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 2: గాంధీ జయంతి సందర్భంగా నగరంలోని న్యూ ఇరా పాఠశాలలో 'తెలుగు బాట' పుస్తకాన్ని చైర్మన్ ఐవి.రమణరావు, డైరెక్టర్ డాక్టర్ పి.భూమేశ్వరరావు బుధవారం ఆవిష్కరించారు. ఈ పుస్తకం ద్వారా సరళ పదాల నుంచి సంశ్లేషాక్షర పదాల వరకు అన్నింటినీ సులువుగా నేర్చుకోవచ్చన్నారు.

నేను ప్రభుత్వ భూమిని ఆక్రమించలేదు

మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ వెల్లడి

తిరుమలాయపాలెం రెవెన్యూ పరిధిలో పట్టా పాస్‌బుక్ రికార్డును చూపుతున్న మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్

తిరుమలాయపాలెం, అక్టోబర్ 2: నేను ఎలాంటి ప్రభుత్వ భూమిని ఆక్రమించలేదని మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ వెల్లడించారు. తిరుమలాయపాలెంలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం తనకు అసైన్డ్ పట్టా ఇచ్చిన భూమిని మాత్రమే సాగు చేసుకుంటున్నట్లు వివరించారు. తమ ఆధీనంలో ఎలాంటి ప్రభుత్వ భూమి ఉన్నా రెవెన్యూ అధికారులు సర్వే చేసి స్వాధీనం చేసుకోవచ్చునని చెప్పారు. కొంతమంది రాజకీయ నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్తవం, కక్ష సాధింపుతో చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.